ఉచితము!
1945-46 క్యాలండర్
మరియు 1945 ఇండియన్ ఫెడరల్ మూడల్. స్టాండర్డు న్యూగోలు అవరణముల చిత్రమైన క్యాలలాగునహా ఉచితము. 4 ఫాన్సీగాజులు, బొంబాయి స్కాషన్ రెండు ఉంగరములు, ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు, యీ కన్సెషన్ తీసివేయక ముందే వ్రాసికొనువారికి పంపబడును.
KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

316516

ఆంధ్రపత్రిక.

బహుమతి రు. 1,000
నిలిచిన ఋతుస్రావము
"మెనో లైఫ్ పిల్స్" అనేకకారణాలవలన నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో రప్పింపగలరు. వెల రు 5/8
"మెనోస్ లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును కంటనె చేయుటకు శక్తిగలది. వెల రు. 12/4/- గ్యారంటీ.
"గర్భనిరోధమునకు నంపా" 5 నం॥ శాశ్వతమైన గర్భనిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధ మునకు రు 10/4/- పిటికలన గుణములేదని నిరూపించువారికి రూ. 1,000 బహుమతి. 3 (2-30)
KAVIRAJ L. SIGHA (A. P. M.)
GAWALMANDI, LAHORE.

The Andhra Patrika, Madras. } Regd. No: 1118 Vol 32. WEDNESDAY. 22nd August, 1945. No. 120. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

చైనా కమ్యూనిస్టులతో ప్రభుత్వ సేనల సంఘర్షణ

షాన్సీరాష్ట్ర రాజధాని సమీపంలో జరిగింది

న్యూయార్కు, ఆగస్టు 20: జనరల్ ఎస్ హిసిషాన్ ఆధ్వర్యంకింద పోరాడుతున్న చైనా ప్రభుత్వసేనలకు, కమ్యూనిస్టు సేనలకు మధ్య షాన్సీ రాష్ట్రరాజధాని అయిన టాయియాన్ నగర సమీపంలో సంఘర్షణ జరిగిందని చుంకింగ్‌నుంచివచ్చిన అమెరికన్ అసోసియేటెడ్‌ప్రెస్ వార్త తెలియజేస్తున్నది. షాన్సీరాష్ట్ర రాజధాని పీకింగ్‌నగరానికి (ఇదే పెకింగ్) 250 మైళ్లు నైరుతిదిశగా వున్నది. చైనా ప్రభుత్వసేనలకు, కమ్యూనిస్టు సేనలకు మధ్య సంఘర్షణ జరిగిందన్నవార్త విశ్వసనీయమైన వర్గంద్వారానే లభ్యమైందట.

కమ్యూనిస్టుసేనలు ఒక విమానాశ్రయాన్ని పట్టుకున్నవనీ, పిమ్మట ప్రభుత్వసేనలు వాటిని తరిమివేసినవనీ తెలుస్తున్నది. టాయియాన్ నగరమేగాక, షాన్సీరాష్ట్రానికే గొంతెత్తిన ఇంకా నాల్గు పట్టణాలుకూడా చివరకు చైనాబలాల వశమైనవి. కాంటన్‌కు పశ్చిమంగా 140 మైళ్లలోవున్న నదీప్రాంత రేవుపట్టణం వూబోలో చైనాబలాలు పునఃప్రవేశం జరిపినవి.

స్పెయిన్‌లో రాజకీయ క్లిష్టస్థితి

జనరల్ ఫ్రాంకో పరిష్కార మార్గం ఆలోచిస్తున్నాడు

సాన్‌సెబాస్టియన్, ఆగస్టు 20: స్పెయినులో రాజకీయ క్లిష్టస్థితిని పోగొట్టటానికి జనరల్ ఫ్రాంకో తేనపంథాను తయారుచేస్తున్నాడనీ ఆయన ఆతేనపంథాను సెప్టెంబరు మొదటివారంలో సాన్‌సెబాస్టియనందు జరుగనున్న కొత్త క్యాబినెటు ఆవిష్కరణలో తెలుపనున్నాడనీ తెలుస్తున్నట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఫ్రాంకో గాలిసియాయందలి తనవేసవి మకాముసుప నిల్లవప్పటికంటె ఆతని రాజకీయ చర్యలు రహస్యంగా నుండినవి. ఐనప్పటికీ అక్కడ అనేక రాజకీయ సమాలోచనలు జరిగాయని మాత్రం అనేక వదంతులు వ్యాపించినవి. కొందరు సేనానులు యిటీవల ఫ్రాంకోవద్దకు రాయబారం వెళ్లారని కూడా సమాచారం తెలిసింది. అయితే ఆవార్త నిజమని కాని అబద్ధమని కాని అధికార ప్రకటన తెలుపలేదు. ఫ్రాంకో పరిపాలనలో అత్యంత ముఖ్యమైన క్యాబినెటు సభ రాబోవు సెప్టెంబరు మొదటివారంలో జరుగనున్నది. స్పెయిను పరిపాలనలో మార్పు తప్పక అవసరమనే భావం ప్రజలలో చాలా వ్యాపించియున్నది. అయితే పత్రికలు మాత్రం తమ వెనకటి ధోరణినే అనుసరిస్తున్నవి. ఫ్రాంకో అధికారం బరువు వేరే తనమైన మార్పు అమలులో వస్తే అవకాశం లేకపోవడంచేత ఆతని స్థితి మరింత బలపడుచున్నది. ఫలాంజ్ పార్టీ అధికారం తొలగింపబడినట్లు ప్రకటితమైనప్పటికీ ప్రభుత్వాధికారుల చర్యలన్నీ యీపార్టీ ఆదేశాలను అనుసరించియే యింకా జరుగుచున్నవి. అధికారులవిూద గాని పత్రికలమీదగాని ఫలంజ్ పార్టీపట్టు నిజంగా తొలగలేదు. (రాయిటరు)

జపానులో రాజారాధన పోవాలి

నిక్కి, ఆగస్టు 18: జపానులో చక్రవర్తిని భగవత్స్వరూపముగా ప్రజలు పూజిస్తున్నారు. ఈ ఆరాధన మూలంగానే జపాను ప్రజలకు వీరావేశంకలిగి యుద్ధములకు కాబురువ్వుతూ ఉంటారు. కనుక యీ రాజారాధనకు అవకాశంలేకుండా చెయ్యాలి. జపాను చక్రవర్తిని యుద్ధాపరాధిగా పరిగణించాలి. అని ఆస్ట్రేలియాలోని సిడ్నీసన్ అనే పత్రిక వ్రాసింది.

జపాను చక్రవర్తిని యుద్ధపరాధిగా పరిగణించవలెనని ఆస్ట్రేలియా మంత్రివర్గముయొక్క అభిప్రాయమని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రియగు డా॥ ఎవాట్టు గారు అన్నారు.

సఖాలిన్ దీవిలో యుద్ధసమాప్తి

మంచూరియాలో రష్యన్ విజయాలు

లండన్, ఆగస్టు 20: రష్యన్, మంగోలియన్, చైనా కమ్యూనిస్టు సేనలు కలుసుకున్నవని జపాన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది. పెకింగ్‌కు 100 మైళ్ల వాయవ్యంగా వున్న కాల్గాన్‌పై ముట్టడి జరపడానికి ఈ బలాలన్నీ సంసిద్ధపరుచుకున్నవని కూడా ఇద్దే వార్తవల్ల తెలుస్తున్నది. జపానువారు యుద్ధవిరామం కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, రెండు తోజులనుంచీ రష్యన్ విమానాలు కాల్గాన్‌పై దాడులు సాగిస్తున్నవనీ, చుంకింగ్ సేనల కంటె ముందుగానే కాల్గాన్ పట్టణాన్ని వశపరచుకోడానికి బలీయమైన టాంకు, కాల్బలదళాలను సమాయత్త పరుస్తున్నారనీ జపాన్‌వార్తా సంస్థ ప్రకటన. చైనాసేనలు పుటూయి అధ్యక్షుడింద ఆ ప్రాంతానికి రాకపూర్వమే కాల్గాన్ పట్టుకోవాలని రష్యను మంగోలియను చైనా కమ్యూనిస్టుసేనల ఉద్దేశమట.

యుద్ధవిరామాన్ని ఏర్పాటుచేయడానికి వెళ్లిన జపాన్ దూత ఇక్కడ గాయపడ్డాడట.

హార్బిన్ పతనం

మంచూరియాలోని హార్బిన్ నగరం రష్యన్ సేనల వశమైందని సోవియెట్ ప్రకటన తెలియజేస్తున్నది. మూక్డెన్ పట్టణం కూడా పతనమైంది. దక్షిణ సఖాలిన్ దీవిలో జపాన్ సేనల ప్రతిఘటన సమాప్తమయింది. శత్రుబలాలు ఇక్కడ లొంగిపోతున్నవి.

ఝూహే, జోహా, ఎమ, గిరిన్, ములాన్, టూన్‌హా, ఛాయ్యూపట్టణాలు కూడా రష్యనులవశమైనవి.

హార్బిన్, మూక్డెన్, చాంగ్‌చుంగ్ పట్టణాలు పట్టుకున్న రష్యన్ నైమానిక దళాలను కలుసుకోడానికి మార్షల్ వాసిలివిస్కీ టాంకుబలాలు పురోగమిస్తున్నవని మాస్కోలోని రాయిటర్ విలేఖరి ఎరిక్ డౌంటన్ వ్రాస్తున్నాడు. వేలకొద్దీ జపాను సైనికులు లొంగిపోతున్నారు. ఏదో జైనికసంఘటనద్వారాగాని, రహస్యాయుధప్రయోగంవల్లగాని జపాను ఈ యుద్ధంలో గెలవవచ్చుననే కొంతమంది జపాన్ సైనికుల అభిప్రాయం. జపాను ఓడిపోవడం అసంభవమనే వీరి దుర్భ్రమ!

మూక్డెన్ పతనంతో మంచూరియా యుద్ధం ఇంచుమించు సమాప్తమైనట్లేనని రష్యన్ ప్రకటన తెలియజేస్తున్నది. మూక్డెన్ జనాభా దాదాపు 5 లక్షలు. హార్బిన్ మంచూరియాలోని ప్రముఖపారిశ్రామికకేంద్రం. దీని జనాభా 2,50,000.

పార్లమెంట్‌లో భారతసమస్య ప్రస్తావన

"ప్రపంచ ఆర్థిక పునర్నిర్మాణమే బ్రిటిష్ విదేశాంగవిధాన లక్ష్యం"

ఎర్నెస్టు బెవిన్ ఉపన్యాసం

భారతసమస్య పరిష్కారావశ్యకత గురించి కార్మిక సభ్యుల ప్రకటన

లండన్, ఆగస్టు 20: కామన్సుసభలో జరిగిన విదేశాంగ విధానచర్చలో భారతసమస్య ప్రస్తావన అనేకపర్యాయములువచ్చినది.

ఎర్నెస్టు బెవిన్

లోగడ చేసిన వాగ్దానము లన్నింటి పంటిదే రాజుగారి ప్రసంగముగుండలిభారతదేశప్రస్తావన అనే భారతీయు లందరూ భావించవచ్చునని మేజర్ వ్యాట్ (కార్మికపక్షం) వెల్లడించినారు. వీరు ఈమధ్యనే భారతదేశమునుంచి తిరిగి వచ్చినారు.

కార్మికపక్షమునకుచెందిన మరొక సభ్యుడు జె. యఫ్. స్లాట్స్ ఇలా అన్నాడు: "భారత ప్రజలు మనము వారి సహచరులుగా ఉండతగినవారమని తలంచునట్లుగా మన పక్షమునకు చెందిన ఈ ప్రభుత్వము ప్రవర్తించునని మా ఆశ."

భారతదేశములో వోటింగ్ హక్కు విస్తరింపచేయాలనీ, భారతభవిష్యత్తుకు సంబంధించి ఒకపథకమును తయారుచేయగలందులకు వెంటనే లండనులో ఒక సమావేశమును ఏర్పాటు చేయవలెననీ, సూచించుచూ, అంగబలముపలన అభివృద్ధికానట్టి అత్యధిక పారిశ్రామిక సంపదవల్లా భారతదేశము రేపు అయిదవ అగ్రరాజ్యముగ తయారు కాగలదని వ్యాట్‌గారు ప్రకటించినారు.

చర్చ వివరాలు

లండన్, ఆగస్టు 20: "యుద్ధకాలమున చేసిన అపూర్వత్యాగములకుతగినట్టుగానే, బ్రిటన్ విదేశాంగవిధానము ఉండవలెనను దృష్టితోనే నేను ఆ విధానమును నిర్ణయం చేసి సాగించుటకు ప్రయత్నించెదను" అని బ్రిటిషుప్రభుత్వవిదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ నేడు కామన్సుసభలో స్పష్టపరచినారు.

బ్రిటన్ విదేశాంగ విధానమును గురించి నేడు కామన్సుసభలో దీర్ఘముగ చర్చజరిగినది. లోగడ బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉండిన ఆంతోనీ ఈడెన్ చర్చలో పాల్గొని, బెవిన్‌కు విదేశాంగ వ్యవహారముల నిర్వహణలో తోడ్పడెదనని ప్రకటించినారు. తాను అధికారములో ఉండినప్పుడు బెవిన్ ఏ విధంగా సలహాలు ఇస్తూ తోడ్పడుతూ ఉండేవాడో అదే విధముగ ఇప్పుడు తాను బెవిన్‌కు సహాయపడెదనని వాగ్దానము చేసినారు.

విదేశాంగమంత్రి బెవిన్ తన దీర్ఘోపన్యాసములో వివిధ దేశముల రాయబారులను, వివిధ సమస్యల విషయములలోను, బ్రిటిషు ప్రభుత్వము అనుసరింపదలచిన విధానమును స్పష్టముచేసిరి. ప్రధాన అంశములలోను, మూలసిద్ధాంతములలోను, విదేశాంగవిధానము ఒక్కటే అని విశదముచేసిరి. బెవిన్ ప్రసంగమును పరిశీలించిన ఏవిషయములోను, సంకీర్ణ మంత్రివర్గ విదేశాంగ విధానమునకును, కార్మిక ప్రభుత్వవిదేశాంగ విధానమునకును ఏమీ తేడాలేదని స్పష్టము కాగలదు.

పోలెండ్ విషయమైతము వైఖరిని స్పష్టంచేయుచు బెవిన్ యిలా చెప్పినాడు: పోలెండుదేశ విస్తీర్ణము శాంతి సమావేశమునకు నిర్ణయము కావలెను. పోలెండు మరీ యెక్కువ గపట్టి పుదిక్కుగా వ్యాపించుటలో గల ప్రమాదములను చర్చిల్ తెలిపియుండెను. నేనున్నూ అదే అభిప్రాయముకలిగి ఉన్నాను. ముస్కంగు పోలెండుదేశమున యెందరు ప్రవేశించెదరు అనే విషయము మీదనే, ఆదేశపు సరిహద్దుల నిర్ణయము ప్రధానముగ ఆధారపడి ఉండును."

స్పెయిన్, గ్రీస్, బల్గేరియా, రుమేనియా, హంగరీ, మధ్యయూరపు ప్రాంతాలు మున్నగు విషయములనురించి, బెవిన్ ఈవిధముగా ప్రకటించినారు: స్పెయిన్ ప్రభుత్వ స్వరూపము, పరిపాలనా విధానము, ఇత్యాది విషయములను స్పెయిను ప్రజలె నిర్ణయించుకొనవలెను. ప్రస్తుత ప్రభుత్వమును మార్చుటకు స్పెయిన్

(2 వ పేజీ చూడుడు)

లండన్‌కు వేవెల్ ప్రయాణం

బ్రిటిష్‌ప్రభుత్వాహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: వైస్రాయి వేవెల్‌ను బ్రిటిష్ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో లండన్‌కు రావలసిందని ఆహ్వానించింది. అందుకు లార్డ్ వేవెల్ అంగీకరించాడు.

శత్రుపక్షము చేరిన భారతసైనికుల భవిష్యత్తు

కేంద్రప్రభుత్వము శ్రద్ధగా ఆలోచిస్తున్నది

న్యూఢిల్లీ, ఆగస్టు 20: శత్రుపక్షమున చేరిన భారతసైనికుల పట్ల ప్రభుత్వ మేవిధముగా వ్యవహరించవలెనను విషయమునుగూర్చి అతిశ్రద్ధతో ఆలోచన జరుగుచున్నదని నేడు ప్రభుత్వ మొకప్రకటన గావించెను.

చేతనైనంత రొందరగా సాధ్యమైనంతలో వీరికేసు విచారణలు జరుపుచున్నారు. ఆవలంబించదలచిన వైఖరిని వివరిస్తూ ప్రభుత్వమొక విస్తారప్రకటనను త్వరలోనే కావించవచ్చును.

పండిట్ నెహ్రూ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 16: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఏ. సి. ఐ. విలేఖరి సందర్శించిన సందర్భమున, సుభాష్‌బోస్ యొక్క భారతజాతీయ సేన భవిష్యత్తు విషయమై నెహ్రూగారి రీతిగా ప్రస్తావించిరి. "చాలాకాలం నుంచీ నన్ను కలతపెట్టి కోతపెడుతూ వచ్చిన విషయ మొకటి ఉన్నది; కాని ఆ విషయమై ప్రస్తావించినచో అపోహలు కలుగవచ్చుననే ఉద్దేశ్యంతో, నేనింతవరకూ ఆ విషయమెన్నడూ ఎత్తుకోలేదు.

కాని యుద్ధము ముగిసినందున, ఇక ఆ మూగనోము పట్టవలసిన ఆవశ్యకత తీరిపోయింది. "భారత జాతీయ సేన" విషయమే నా ఈ కలతకు కారణము. మలయా, బర్మాలలో ఈ సేన నిర్మితమైంది; నేడీ సేనలోని 20,000 మంది భారతీయులు స్వీయదేశంలోనే బైదీలుగా ఉన్నారు. జపానుతో వారి దురదృష్టమైన సంబంధం పెట్టుకోవడం వల్ల కలిగే పర్యవసానాలు వారికి సమగ్రంగా గోచరించలేదనీ, కొందరు ఈ సైనికులనూ సేనానాయకులను కూడా మోసపుచ్చి తప్పుదారి కీడ్చారనిన్నీ నేను మూడేళ్లక్రిందట అభిప్రాయపడ్డాను; నాటికి నేటికి కూడా నా అభిప్రాయమదే.

భారతదేశాన్ని విమోచన మొనర్చే ఉద్దేశ్యంతో సుభాష్ బోసు దేశంలోకి సేనలతో దిగితే ఏమిచేయదలచారు. అని కలకత్తాలో మూడేళ్ళక్రిందట నాకు ప్రశ్నవేశారు. సుభాష్‌బోసూ, అతని తోటివారు, అనుచరులూ కేరళం జపానుచేతులలోని పరికరాలుగా రాక దేశాన్ని విమోచన మొనర్చే ఉద్దేశ్యంతోనే

2 వ పేజీ చూడుడు

త్వరలో శాసనసభలకు ఎన్నికలు

1946 మార్చిలోగా కొత్తసభల ఏర్పాటు

వెంటనే కాంగ్రెస్ ఖైదీలవిడుదల జరిగే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 21: వీలైనంత త్వరలో కేంద్రరాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుగునని అధికార ప్రకటన తెలుపబడినది.

బ్రిటిష్‌ప్రభుత్వముతోనూ రాష్ట్ర గవర్నరులతోనూ సంప్రదించిన మీదట గవర్నర్ జనరల్ ఈ నిర్ణయం చేసినాడు.

ఈ పరిస్థితులలో అక్టోబరులో కేంద్ర శాసనసభల సమావేశాన్ని జరుపరు.

1945 బడ్జెటు సమావేశమునకు కొత్త సభ్యులు హాజరగుటకు వీలుగా ఎన్నికలు పూర్తి అవుతవి.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్ వోటరుల జాబితా లయారుకానందున ఇప్పటిసభ జీవితకాలము 1 మే 1946 వరకూ హెచ్చించినారు.

ఇప్పటి కేంద్రశాసనసభ పది సంవత్సరములుగా ఉంటున్నది. సామాలు నిబంధనల ప్రకారము 1940 లో కొత్త ఎన్నికలు జరుగవలసి వుండెను. అప్పట్నుంచీ ఏటా ఈసభ జీవితకాలము పెంచబడుతూ వచ్చినది.

త్వరలో వివిధ శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నవి గనుక, ఇంకనూ జైళ్లలో ఉండిన కాంగ్రెస్ నిర్బంధితుల సందరినీ శీఘ్రంగా విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వములు చర్యతీసుకొనవచ్చును.

రాష్ట్రశాసనసభలు

మదరాసు, ఆగస్టు 21: చన్నరాష్ట్ర శాసనసభల ఎన్నికలు వచ్చేసంవత్సరం మధ్యలోగాని జరుగనేరవని అధికార రీత్యా తెలియుచున్నది.

రాష్ట్రశాసనసభల ఓటరుల జాబితాలను ప్రభుత్వంవారు సవరించుటకు నిశ్చయించిరి. అక్టోబరు 31 తేదీ నాటికి ఓటరు అర్హతగలవారు మాత్రమే ఓటరుల జాబితాలో చేర్చబడుదురు. ప్రిలిమినరీ జాబితాలు 1946 ఫిబ్రవరిలో ప్రకటింపబడగలవు. తరువాత ఆక్షేపణలు తెలుపుకొనుట నిసలు జాబితా ప్రకటించుట జరుగును.

సంధిపత్రంపై సంతకాలకు ఇంకా 10 రోజుల వ్యవధి

భూతల, విమాన, నౌకాబలాలతో మెక్‌ఆర్థర్ జపానుపై దిగుతాడు

లండన్, ఆగస్టు 20: జపానుసంధి రాయబారులు మనిలా నగరంలో పని ముగించుకొని వెళ్లిపోయిన ఒక గంటకే మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెక్ ఆర్థర్ ఈ విధంగా ప్రకటించాడు: "ఇక పదిరోజులలో పుగా సంధిపత్రంపై సంతకాలు జపానులోనే జరగగలవు. భూతల, విమాన, నౌకాదళాలను వెంట బెట్టుకొని త్వరలో నేను జపానుకు వెళ్లబోతున్నాను. సంధిపత్రం తయారయే లోపుగా వివిధరంగాలలో యుద్ధ విరామ పరిస్థితులు ఏర్పడతవని విశ్వసిస్తున్నారు."

"రక్తపాతం సంభవించకుండానే లొంగుబాటు కార్యక్రమం పూర్తి అవుతుంది," అని మెక్ ఆర్థర్ నమ్ముతున్నాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి మనిలా రాబర్ట్ రూబెన్ తెలియజేస్తున్నాడు.

సంతకాలు టోకియోలో

లండన్, ఆగస్టు 21: జపాను దౌత్యకాండ వచ్చేవారాంతానికి పూర్తికావచ్చునని, టోకియో నగరంలో సంధిపత్రాలపై సంతకాలు జరుగుతవని మనిలా నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. జనరల్ మెక్‌ఆర్థర్‌తో పాటు రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలెండు, హాలెండు ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

జపాను లొంగుబాటు సమయంలో హాజరై తంతులో పాల్గొనడానికి మిలిటరీ ప్రతినిధులను నియమించవలసిందని ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రెంచి, డచ్చి, న్యూజీలెండు ప్రభుత్వాలను అగ్రరాజ్యాలు కోరినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్‌తరఫున సర్ బ్రూస్ ఫ్రెజర్, రష్యాతరఫున లెఫ్టినెంట్ డెరెవియాంకోలు పాల్గొంటారు.

మిత్రసేనలు ఒకవైపునుంచి దిగడం, మరొకవైపున జపాన్ సేనను నిరాయుధం చేయడం దీన్ని కొంతమంది జపాన్ మిలిటరీ ఆఫీసర్లు భరించలేకపోవచ్చునని టోకియో రేడియో విలపిస్తున్నది.

ఆక్షేపణలైన కొందరు ఏ దురదృష్ట చర్యలకు దిగుతారో చెప్పడం కష్టమని కూడా ఇదేరేడియో ప్రకటన. విజే, జపాన్ సైన్యాలలో చాలాభాగం చక్రవర్తి ఆజ్ఞను శిరసా వహిస్తుందట.

జపాను సైనికబలం చాలాభాగం చెక్కుచెదరకుండా వున్నదనీ, వీరినుండి నిబ్బరం చెదిరిపోలేదనీ, ఇట్టి పరిస్థితులలో మిత్రసేనలు దిగినప్పుడు సంఘర్షణలు జరిగే ప్రమాదం లేకపోలేదనికూడా టోకియో రేడియో ప్రకటన. యుద్ధపరిశ్రమలను మానివేసినపుడు, సైన్యానికి ఉద్యోగాన్ని తెప్పించినప్పుడు సాంఘిక అశాంతి ఏర్పడవచ్చునట.

చైనాలో లొంగుబాటు

చైనాసేనాని జనరల్ హూఇంగ్‌చిన్ హూనాన్ రాష్ట్రంలోని చికియాంగ్‌కు ప్రయాణమై వెళ్లాడు. మార్షల్ చాంగ్‌కైషేక్ తరఫున ఇతను అక్కడ జపాను వారివద్ద సంధిపత్రాన్ని స్వీకరిస్తాడు. దాదాపు 10 లక్షలమంది జపాన్ సేనలు లొంగిపోయేటట్లు చేయడానికి జపాన్ ప్రతినిధులు చైనాకువచ్చారు.

గడియారముల మరమ్మతు
మీ గడియారములు, గోడగడియారములు, టైమ్‌పీసులు సంతృప్తికరముగా మరమ్మతు చేయుదుకొనండి. బయటూరి ఆర్డర్లు వెంటనే గమనింపబడును. స్పెషల్ సూపర్విజను, స్పేరుల పరిశీలను, గ్యారంటీ పని మా ప్రత్యేకత. బాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
ABRAHAM MARET & SONS,
KOTTAYAM. S. INDIA.
(1940 సం॥లో స్థాపితము)


ఆపరేషన్
అపాయము, ఇరకజుట్టుల, తర్వాత మీ కేశములు తప్పక రాలిపోవును. తలలోన సంభవించిన అనురుగయము, నీరసింపజేయు దీర్ఘవ్యాధులు ప్రసవసమయాన కలమనంగు కేశనష్టమును కలిగించియే తీరును. ఒక్కొక్కప్పుడు కేశములు పూర్తిగా తగ్గిపోవుట పక్షేధ్యమగుట కూడ అటుస్థిరంచును.
ఇప్పుడు మీరు కేశవర్ధినితో కేశములు రాలుట ఆపుకొనుట్టియ్యదు మీ రేల చస్మయును కేశహీనమై విరూపముగా ఎందుకుండవలెను? జట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బురోజులలో పురులను కాపాడుకొనుటకు కేశవర్ధిని యుండగా మీరు పోగొట్టుకొనవలసిన పనిలేదు. అనారోగ్యంగా వుండ్రకలు వచ్చిపోగా కూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును.
కేశవర్ధిని
పురుల సంపదగా పెంచి బలపర్చును. నేడే మీ పురులకు కేశవర్ధిని పూయుడు.
కేశవర్ధిని అణాలు 0-12-0 కేశవర్ధిని షాంపూ అణాలు 0-12-0 కేశవర్ధిని క్రీం రూ. 1-0-0
ప్యాకింగు పోస్టేజి ఆధికము. పత్తరు లందరిద్దరు దొరుకును లేక
సౌత్ యిండియా కెమికల్సు,
158, తిరువేంకటస్వామి రోడ్డు, పి. ఆర్. యస్. పురము - కోయంబత్తూరు.

అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లర్సు "క్రవ్"

స్టాంపర్లు సైజ్ మంచి పనితనము గలవి తగ్గింపుధరలలో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోలేఏజంట్లు:

M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas. Ramgali No. 4.
Brandreth Road, Lahore.

టెండరు నోటీసు

రమారమి 4 ఫర్లాంగులు నర్సాపురం కాలువరోడ్డు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుటకు టెండర్లు యీ దినమ సంతకముచేసినవారికే 5-9-1945-న తేది సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. ఆమోదింపబడిన టెండరు ఫారములోనే టెండరు దాఖలు చేయవలెను. ఆమోదింపబడిన టెండరుఫారము రు 2/-లు మునిసిపల్ ట్రెజరీలో కట్టిన బడయగలరు. సిమెంటు మునిసిపాలిటీవారు సప్లయి చేయుదురు. ఈ టెండరు తతిశీర్షలు కావలసినవారు నూపరు వైజరుగారివల్ల ఆఫీసు గంటలలో తెలుసుకొనవచ్చును.

పాలకొల్లు మునిసిపాలిటీ 18-8-45. } యస్. రామమూర్తి, కమీషనర్.

నోటీసు

తిరుపతి డి॥ము॥ కోర్టు

మద్రాసు S. C. 3315/26 E. P. 512/44.

డిక్రీహోల్డర్, మర్వువారు:-G. R. తిరు వెంగడముచెట్టి.

జడ్జిమెంటు డెబార్-కేతు వరదరాజులు నాయుడు.

పై నెంబరు డిక్రీని అములునెర వేర్చుటకు మర్వువారు యి. పి. దాఖలుచేశి పయిమున్న 30-8-45 తేదికి వాయిదా వేయబడివుంటున్నది. నీవు సదరు తేదిన 10 గంటలకు కోర్టువారి యెదుట హాజరై నీ ఆక్షేపణలను తెలపని యెడల నీ పరోక్షమందు తీర్మానము కావబడును.

తిరుపతి, 19-8-45. } పి. కె. విజయరాఘవన్, బి. యె. డిక్రీహోల్డరు వక్కీలు.

వేలము ప్రకటన

జిల్లా హెడ్డు ఆఫీసు, కడప.

కడప జిల్లా బోర్డుకు చెందిన దిగువ దాఖలా మెషినరీని కడప డిస్ట్రిక్టు హెడ్డు ఆఫీసరుగారు తమ ఆఫీసులో 29-8-1945 తేది సాయంత్రం 4-30 గంటలకు బహిరంగ వేలమున విక్రయింతురు.

పాట పాడదలచినవారు ఒక్కొక్క సామానుకు రు 50/- ల వంతున డిపాజిటు కట్టవలెను. హెచ్చుగా పాట పాడిన వారి పేరున సామానుల పాట కొట్టివేయబడును. గెలుపొందిన పాటదారు ఆ రోజునే పాట మొత్తములో ¼ వంతు సొమ్ము చెల్లించవలెను. కడప జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారి ఖాయపు వుత్తరువు తేలియపరచిన తేది మొదలు 8 రోజులలోపుగా మిగతా సొమ్ము చెల్లించవలెను. పాటపూర్తిమొత్తము చెల్లించిన తరువాత సామాను డెలివరీ చేయబడును. నిర్ణీత కాలములోగా పాటదారు పూర్తి సొమ్ము చెల్లించక పోయినయెడల, గడువు సామాను తిరిగి వేలము వేయబడి, అందువల్ల వచ్చే నష్టమున్ను, ఖర్చులున్ను అతనినుండి రాబట్టబడును. ఆఫీసు వేళలలో మెషినరీ యెవరైనను తనిఖీ చూచుకొనవచ్చును. కడప జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారి ఆజ్ఞానుసారం లోబడి అమ్మకము జరుగును. గెలుపొందని పాటదారులు డిపాజిటు మొత్తము స్టాంపు రసీదు తీసికొని వాపసు చేయబడును.

కడప. 19-8-45 | (సం) టి. ఆర్. రంగస్వామి, డిస్ట్రిక్టు హెడ్డు ఆఫీసరు.

ఉచితము

మీ విభాగకాలంలో పెట్టుబడి యేమీ లేకుండా నెలకు రు. 300/- మొదలు రు. 600 వరకు సంపాదించుకోవచ్చును. కష్టంలేదు, రహస్యం లేదు. వేనకు వేలమంది లాభపొందినారు. న్యూగోల్డు 4 జతల ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒక ఉంగరం, లాకెటుతో ఒకగొలుసు, ఒకజత నెనిపోసులు శాంపిల్సు కలిగిన ఒకపెట్టెకు వ్రాయండి. పవిత్రమైన క్యాటలాగు, పూర్తివివరాలు వుచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

A. N. G COMPANY
P. B 61 (A.P.M.) Lahore 2(2-150)

ఘనసారవిందిని

ఎడము, కనుడు, తెలుపుగ కగుట, మీర్రపుమంట, శ్రీకనుమవ్యాధులకు వెత్రాయుధం. అనుపానమునకు ఎందిని అన్తరుటలో నెమ్మదు 2-8 పోనేజ 0-10-0. ఏ. శ. ఏ. అండ్ కంపెనీ, పెరిలేపి, నెల్లూరుజిల్లా.

గంటల పంచాంగం

పార్థివసం॥ శ్రావణ శు॥ చతుర్దశి 1945 సం॥ ఆగస్టు 22 బుధవారం

బు॥ చతు సా 7-44 శ్రవ సా 7-15 వర్జ్యం రా 11-35 మొ 1-20 కు.

శు॥ పూర్ణిను ఆగస్టు 23 గురువారం

ను॥ పూ సా 6-42 ధని సా 6-57 వర్జ్యం రా 1-55 మొ 3-28 కు.

ఆంధ్రపత్రిక

పార్థివసం॥ శ్రావణ శు॥ చతుర్దశి బుధవారము

మాటనిలుపుకొనునా?

సిమ్లాసభ భగ్నమగుటవల్ల భారత రాజ్యాంగ సమస్యా పరిష్కార ప్రయత్నము ఇంతట విరమింపబడదని, సమావేశము ను ముగించుచూ రాజప్రతినిధి చెప్పియుండెను. ఆ కారణముగ నూతన బ్రిటిషు ప్రభుత్వము అధికారమునకు వచ్చిన వెంటనే తిరిగి ప్రయత్నము లారంభింపబడునని తలచిరి. అంతే కాక బ్రిటిషు కార్మికపక్ష ప్రముఖులనేకులు, భారత స్వాతంత్ర్యేచ్ఛ యెడలకన్నన్ శ్వేతివులకన్న ఎక్కువ సుముఖత్వము ప్రదర్శించుచుండుటవల్ల కార్మిక ప్రభుత్వము తక్షణకార్యోపక్రమణకు దిగునని తలచిరి. ఆ భావము, రాజుగారి ఉపన్యాసములో స్ఫురించునని ఆశించిరి. అది జరుగలేదు. పైపెచ్చు వెనుకటి బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనలకన్న వెనుకవాటు వేయుచున్నది.

1942 సంలో బ్రిటిషు ప్రభుత్వము సర్ స్టాఫర్డు క్రిప్సుద్వారా పంపిన సూచనలు తాత్కాలిక ప్రభుత్వమునకు వప్పగించదలచిన అధికారములు అసంతృప్తికరముగ నున్నప్పటికీ భవిష్యత్తునుగురించి చేసిన వాగ్దానము అంత అసంతృప్తిగలదే. భారతదేశమున అత్యంత శీఘ్రముగా స్వపరిపాలన ఏర్పరచుటకు వారనలంబించదలచిన పద్ధతి ఇది యని, తెలుపుచూ "పోరాటములు ముగిసిన వెంటనే, ప్రజా ప్రతినిధులసభ నేర్పాటు చేసి భారత దేశమునకు రాజ్యాంగము నేర్పాటుచేయు పని దాని కంటగట్టబడునని" తెలుపబడెను. 1940 సం॥ ఆగస్టు 8 వ తేదీన అప్పటి రాజప్రతినిధి లిన్‌లిత్గో ప్రభువు చేసిన ప్రకటనలో కూడ, "యుద్ధమైన పిమ్మట సాధ్యమైనంత త్వరలో, రాజ్యాంగము నిర్మించుటకు భారత ప్రజాప్రధాన సంఘముల ప్రతినిధులతో కూడిన సభ నొక దానిని ఏర్పాటు చేయుటకు సార్వభౌముని ప్రభుత్వము అంగీకరింప సిద్ధముగా నున్నదని" చెప్పియుండెను. క్రిప్సు ప్రణాళిక భారత ఐక్యతకు భంగము కలిగించునదిగా నున్నప్పటికీ ఏదో విధముగ స్వయం నిర్ణయ సూత్రమును అంగీకరించియుండుటచేత భవిష్యద్విషయమున ఎక్కువపట్టు బట్టలేదు. తాత్కాలిక ఏర్పాటు అసంతృప్తికరముగ నుండుటచేతనే ఆ ప్రణాళికను విసర్జించినది.

అయితే ఇపుడు పోరాటము ముగిసినదగ్గి కాబట్టి కాంగ్రెసు అధ్యక్షుడు అజాద్ నిన్న తమ ప్రకటనలో తెలిపినట్లు భారత సమస్యను పరిష్కరించుటకు, బ్రిటిషు ప్రభుత్వము తమ పూర్వ వాగ్దానప్రకారము ప్రయత్నము చేయవలసియున్నది. క్రిప్సు సూచనలు ఉపసంహరింపబడ లేదని చర్చిల్ అమెరి ప్రభృతులు అనేక పర్యాయములు బ్రిటిషు పార్లమెంటునందు ప్రకటించియుండిరి. వేవెలు ప్రణాళికను గురించి పార్లమెంటులో ముచ్చటించుచూ అది తాత్కాలికమే నని యూ, 1942 సం॥ మార్చి మాసమున చేసిన సూచనలు ఏ విధమైన మార్పులేక యథా ప్రకారము నిలిచియున్నదని ఇండియామంత్రి ప్రకటించియుండెను. అయితే వెనుకటివలె, తాత్కాలిక ఏర్పాటు అనునది ఒకటి, శాశ్వత ఏర్పాటు అనునది ఒకటి అని విభిన్నముగా కాక అజాద్ చెప్పినట్లు శాశ్వత పరిష్కారములో భాగమై యుండు ఏర్పాటు అవసరమైయున్నది. యుద్ధస్థితి తొలగి ఇంకనూ శాంతి సమావేశము కాలేదని బ్రిటిషు నాయకులు చెప్పవచ్చును. కాని అలాంటి, అర్థములకు వ్యాఖ్యానములకు అవకాశము రాకుండుటకుగానే, యుద్ధానంతరమనిగాని (end of war) శాంతి పత్రము సంతకమైనతరువాతనిగాని (Making of peace) అను పదములు వాడలేదని పోరాటములు విరమింపబడినంతనే (Cesstion of hostilities) అని చెప్పబడినదని సర్ స్టాఫర్డుక్రిప్సుగారు తెలిపియుండిరి. శాంతి పత్రము సంతకము అగువరకు వేచియుండవలసిన, అది కొన్ని ఏండ్లవరకు జరుగదని క్రిందటి త్రైరాజ్య సమావేశ నిర్ణయములు వ్యక్తము చేయగలవు. జపాను ఆక్రమణ క్రిందనున్న ప్రదేశము లెవరెవరికి వెళ్లవలెననునది తేలుట ఇపుడపుడే జరుగునట్లు లేదు. కాబట్టి ప్రజాప్రతినిధిసభ ఏర్పాటు కు తక్షణము ప్రయత్నములు జరుగవలసియున్నది.

దానిసమావేశము ఆలస్యపరచుటకు హిందూ ముస్లిమ్ సమస్యమైన అంగీకారము కుదురలేదని సాకు చెప్పవచ్చును. పూర్వము అల్పసంఖ్యాకసమస్యగా నున్న ఈ సమస్య నేడు దేశవిభజన సమస్యగా పరిణమిల్లినది. ఆ విషయములో కూడ కాంగ్రెసు స్వయంనిర్ణయ సూత్రమును అంగీకరించెను. క్రిప్సు ప్రణాళికను తిరస్కరించుచూ కాంగ్రెసు కార్యవర్గము ఈ విధముగ తెలిపియుండెను.

"అదినుంచి కాంగ్రెసు దేశ స్వాతంత్ర్యమును, దేశఐక్యతను పవిత్రముగా ఎంచుతూ వచ్చినది. నానాటికి సమాఖ్యలు పెరుగవలెనను, భావము ఆధునిక ప్రపంచ ప్రజలలో ఎక్కువగుచున్న ఈ సమయములో ఆఐక్యతాభంగము అందరికీ హానికరమేగాక, ఊహించుటకు కూడ బాధాకరముగా నుండును. అయినప్పటికీ ఏప్రాంత ప్రజలనూ, వారు వెల్లడించి నిరూపించుకున్న ఇచ్ఛకు వ్యతిరేకముగా భారత సమాఖ్యలో ఉండునట్లు బలవంతపెట్టు ఉద్దేశము మాకులేదు. ఆ ప్రాంత మందలి ఇతరవర్గములను బలాత్కారముచేసి, క్రొత్తసమస్యలను తెచ్చిపెట్టు మార్పు లేమియూ కావించకూడదు అని చెప్పుట ఈ సూత్ర మంగీకరించినందున అనివార్యమగుచున్నది." నిన్న కాంగ్రెసు ప్రెసిడెంటు అజాద్‌గారు చెప్పిన దానిభావము కూడ ఇదే. రేపు జరుగబోవు కాంగ్రెసు కార్యవర్గము కూడ ఈ వైఖరిని విస్పష్టము చేయగలదు. కాని బ్రిటిషు ప్రభుత్వము దానిని గమనించి తనమాట నిలబెట్టుకొనుటకు కార్యమున కుపక్రమించునా అన్నదే గమనింపవలసియున్నది.

"స్వరాజ్య సమరం ద్విముఖంగా సాగాలి"

ఆచార్య నరేంద్రదేవ్ ఉద్బోధ

చెన్నపురి, ఆగస్టు 21: "స్మరణమాత్రమున, ఆగస్టు ఉద్యమాన్ని పగటికలగానో రాత్రికలగానో భావించి భయభ్రాంతులై సాధ్యమైనంతవరకు దానిని విస్మరించగోరు మహానుభావులు మనలో ఉన్నారు. ఆ ప్రజాఉద్యమము మన స్వరాజ్య సమరంలో అంతర్భాగంగానే ఎంచి, మనకు గర్వకారణంగానూ బలవర్ధకంగానూ పరిగణించుకోవాలిగాని, దానితలపు వచ్చినంతమాత్రమున క్రుంగి, కృశించి, నీర్లుకారిపోయి చిరికిపోవలసిన పనిలేదు. స్వాతంత్ర్యాన్నే మనం గృహతారగా పెట్టుకొని ఆఖరు పోరాటానికి ద్విముఖంగా సన్నద్ధులం కావాలి" అని ఆచార్య నరేంద్రదేవ్‌గారు నిన్నసాయంత్రం మద్రాసు మహాజనసభ హాలులో జరిగిన కాంగ్రెసు సేవకుల గోష్ఠిలో ఉద్బోధించారు.

ఆచార్యదేవ్ ఇల్లా చెప్పారు:—ముప్పొద్దులూ పదవులధ్యాసతోనే పడిఉండేవారికి, అవసరతేమో స్వరాజ్యాన్నే ఆలాపించే యోధులకూ సమన్వయ మెల్లాగని మిత్రుడు అడిగాడు. సమన్వయము సాధ్యమే. ఒకసారి పదవుల చవిచూచినందున మనలో కొందరికి, బయట ఉండి ఏమీ చెయ్యలేమనీ, లోపలఉండి ఏమో సాధించగలమనే సంస్కరణ ధ్యాస ప్రబలినది. వాస్తవానికి పదవులలో ఉన్నప్పుడు మనకు చేసుకొన్నది తగినంత కన్పించదు. ఉద్యోగములు లేనపుడు, ఉద్యోగాల్లో ఉంటే ఏమన్నా ఉద్ధరించగలమేమోఅని ఉబలాటపడే ఉత్సాహపరులను ముందుకు ఉరక నిద్దాం. అయితే వారు గిరి తప్పకుండా, అంత్య సమరానికి సన్నద్ధమయ్యేట్లు బయటఉండి మరికొందరు చురకవేస్తూ ఉండాలి. మనలో సంస్కరణల వ్యామోహం అతిశయించుచున్నందువల్ల పదవీ స్వీకారం అనివార్యమే అయ్యేట్లుంది. ఈ విధంగా ద్విముఖంగా పోరాటం నడిపించాలి.

నూత్న పథకం

పదవులలో ప్రవేశించినవారు విప్లవ ప్రమేయము పెట్టుసంటూ రనుకోవటం భ్రమ. రోజు రోజూ రాజగోపాలాచారిగారు చేసే ప్రసంగాలు చదువుకుంటే ఆ భావములే కనిపించవు. పరిగడా పడ్డ పరిణామవాదుని భావాలు కనిపిస్తాయి. వెనక పనవులలోకి వెళ్లినపుడు మనం చెయ్యబోయిన ప్రజాహిత కార్యాలకు నివిలియన్ ఉద్యోగులే గతి అయ్యారుగాని; మన అభిప్రాయాన్ని అర్థం చేసుకొని, మన దృష్ట్యా బిల్లులు తయారు చేయించుకో లేకపోయాము. మనకు అనుభవజ్ఞుల సంఘం అనేది ఏర్పరచుకొని కాంగ్రెసు దృక్పథానికి అనువుగా, సమగ్రముగా గాకపోయినా, దిక్మాత్రముగానైనా మన కార్యక్రమ నీసారి నిశ్చయించుకోవటం ఈదఫా అవశ్యం. సామాన్యులకు గూడా ఉపకరించే రీతిన స్వరాజ్యనిర్వచనం చేసి, వారికి అర్థమయ్యే భాషలో మన కార్యక్రమ మిది అని బోధించాలి. ముస్లిం ప్రజా హృదయాల గూడా చూరగొనటానికి జన సామాన్యానికి ఒక నూత్న పథకాన్ని తయారు చేయాలి. హృదయపూర్వకంగా పనిచేస్తేమనకు విజయం నిశ్చయం. సామ్యవాదమే కాంగ్రెసు లక్ష్యమని ఎందుకు ప్రకటించరాదనే శంకచేస్తున్నారు కొందరు. వారికి నా సమాధానమిదే. కాంగ్రెసు వర్గ సంస్థ కాదు. అందువల్ల రాట్నచక్రం మార్చి త్రిశూల పతాకంమీద సుత్తీ కొడవలి వేయ్యుమంటే సాధ్యమయ్యేది కాదు. తక్షణ లక్ష్యం సామ్యవాదం కాదు; స్వరాజ్యసాధన. భారతదేశమందలి అన్ని వర్గాలవారు విప్లవాత్మక వాతావరణాన్ని సృష్టించి, సాధ్యమైనంతవరకు రక్తపాతం లేకుండానే స్వరాజ్యాన్ని సాధించాలి. పోరాటం లేకుండా స్వరాజ్యం వస్తుందని నాకు నమ్మకం లేదు. వస్తే నాకన్న సంతోషించేవాడు ఉండడు.

అసాంలో కాంగ్రెసు కార్యక్రమం

టెజ్పూర్, ఆగస్టు 17: చీకాకిగాను ప్రాణాలను త్యాగం చేసిన యోధుల స్మారకం నెలకొల్పుటకు నాగాంగులో యిటీవల సమావేశమైన అసాంరాష్ట్ర కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానించెనని తెలుస్తున్నది. 1942 ఆగస్టు 9 వ తేదీ నుండి అసాంలో జరిగిన సంఘటనలను విచారణ చేయుటకు ఒక కమిటీ కూడా నియమింపబడెను. రాష్ట్రంలో కాంగ్రెసు పనుల నిమిత్తం మరి 5 లక్షలు ధనము ప్రోగుచేయుటకు రాష్ట్రకమిటీ నిశ్చయించింది. భూదాన పోద్యమాలు పనుల్లో పనుల సంబంధించే విషయాలు తెలుసుకొని ఆచరణీయమైన విధానము నిర్ణయించుటకు ఒక స్థాయిసంఘము నియమింపబడినది. కాంగ్రెసు సభ్యులను చెప్పించాలని ప్రాంతకమిటీలను కమిటీవారు కోరారు. (అ. ప్రె.)

"అడ్డు త్రోవలు గాంధీజీకి గిట్టవు"

హరిజనులకు శ్రీ బి. ఎస్. మూర్తి ఉద్బోధ

చెన్నపురి, ఆగస్టు 18: "అడ్డుత్రోవల తొక్కటం గాంధీగారికి గిట్టదు. గాంధీగారు అభిలషించిన ఉన్నత శిఖరాలపై మనం ప్రాకటానికి మనం సాధించవలసిన కార్యభార మెంతో ఉన్నది. మేము నిస్సహాయులం, క్షీణగతిలో ఉన్నామని మనం ఆర్తనాదాలు చేస్తూ కూర్చొనేకాలం పోయింది. స్వావలంబన, సంఘైక్యము అనే రాచమార్గాన్ని ఆ మహానుభావుడు మనకు చూపాడు. మనం కట్టుబాటుగా శిక్షణగా మెలగటం నేర్చుకోవాలి. అందరికన్న ఒక అడుగుముందే వెయ్యాలి. ఈ ప్రకారం చేస్తే హరిజనులకు గొప్ప భవిష్యత్తుఉన్నది" అని హరిజనవాయకుడు శ్రీ బి. ఎస్. మూర్తిగారు వర్ధాయాత్రానంతరం స్వజనులనుద్దేశించి ఉద్బోధిస్తున్నారు.

మూర్తిగారిల్లా ప్రకటిస్తున్నారు: ఆంధ్రదేశంలో భావి కార్యక్రమమేమో నిర్ధారించుకోవటానికి త్వరలో సహచరులను, మిత్రులను కలుసుకొనబోతున్నాను. గాంధీజీ ఏమిచెప్పారు, ఏమి చెప్పారు అని మన వాళ్లంతా నాకు ఉత్తరాలు గుప్పించేస్తున్నారు. అయితే ఆయన చెప్పింది యీ ప్రకటనద్వారా ముక్తసరిగానే చెబుతున్నాను. హరిజనాభ్యుదయ చింతకన్న మహాత్మునకు కడు వేరు ప్రధాన చింత ఏమీలేదు. మన సాంఘిక, ఆర్థిక వ్యవస్థేగాకుండా రాజకీయ అభ్యున్నతి మార్గంగూడా ఆయన్ను కలతపెడుతోంది. ప్రతిపక్షులెవరు యేవిధంగా పైకి వచ్చినా నిలవగల సత్తా, బలం, శక్తి, సామర్థ్యము మనకు మనం సంపాదించుకొని ఒక్కనివలె మెలగ గలిగితే ఆయనకు అంతకన్న కావలసిందేమి? చిట్కా చికిత్సలలో ఆయనకు నమ్మకంలేదు.

భారతదేశంలోని అగ్రజాతుల తో సమాన భావాలలో నడవగల విశేషమైన మార్పుహరిజనులలో రావాలని మహాత్ముని కాంక్ష. సత్యమైన, హింసామతం పెలసియున్నప్పుడే హరిజనులు సరిగా పైకిరాగలరని ఆయన నమ్మకం. ఎల్లా అయినా హింసామతానికి వీరిని కట్టివెయ్యాలనీ హింసామత ప్రాబల్యాన్ని నిలుపుకోవాలనీ ఆయన ప్రాకులాట అంతా పటం లేదు. హిందూసంఘంనుంచి హరిజనులు చీలిపోతే వారి లక్ష్యం దుష్టదారి అవుతుందని హెచ్చరిస్తున్నాడు. హింసామతం, హిందూసంఘం సర్వంగా దారికి రాకపోతే, హింసామతభవిష్యత్తు దానితోబాటు ఇండియా భవిష్యత్తు వ్రాసిపెట్టివేసినది మహాత్ముడు చెయుకున్నాడు.

గాంధీజీ ప్రాయోపవేశ హేతువు

చెన్నపురి, అక్టోబరు 20: "నేను మళ్లీ ప్రాయోపవేశం చెయ్యవచ్చు. దానికిహరిజనాభ్యుదయం హేతువుకన్న వేరు మంచి కారణం కనిపించదు. అయితే దానికి భగవదాదేశం కావాలి. బలవంతమైన ఉపవాసం అనేది ఉండదు. ఆ ముహూర్తం రావాలి. అది ఎప్పుడు వస్తుందో ఎల్లా వస్తుందో నే నిప్పుడు చెప్పలేను" అని మహాత్మాగాంధీగారు శ్రీ బి. ఎస్. మూర్తిగారితో వర్ధా సంప్రదింపులలో చెప్పారు.

మూర్తిగారితో గాంధీగారు ఇంకా ఇల్లా చెప్పారట:- "నేను వ్యక్తిగతంగా వ్యక్తులకు మాత్రమే సలహా నివ్వగలను. ఘటిజను సేవక సంఘానికి వీలైతే చెప్పలేను. అందులో ఉత్తములు ఎంతో స్వల్పంగా ఉన్నారో నాకు తెలుసు. హరిజనుల దృష్ట్యా గాకపోయినా సవర్ణుల దృష్ట్యా ఈ సంస్థ గట్టిపనే చేసింది. సవర్ణులు చితకగొట్టాలని, హరిజను లనకోవచ్చు. పాత సంప్రదాయాలకు హత్తుకొని వీరి రాదని వారు పట్టుపట్టవచ్చు. ఈ రెండు రకాలవారినీ సంఘం వారు ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ సంఘాన్ని పునరుజ్జీవనం కలిగించటం ఎల్లాగని చింతిస్తున్నారు. ప్రాయోపవేశమే రాచమార్గమని నాకు తెలుసు. ప్రాయోపవేశంచేస్తే హరిజనాభ్యుదయం నిమిత్తం కన్న వేరే ఉత్తమ ప్రయోజనంఉండదు. అయితే భగవదాదేశం కావాలి. బలవంతంగా చెయ్యకూడదనే సంగతేలేదు. ఆ ముహూర్తం రావాలి. అది ఏవిధంగా ఎప్పుడు ఆసన్నమౌతుందో ఇప్పుడు నేను చెప్పలేను."

